www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 20 మే 2023
5
పశ్చిమ గోదావరి



అధికారులు ఆదుకోవాలి

మోకాళ్లపై కూర్చుని జగనన్న లేఅవుట్ భూనిర్వాసిత రైతుల ఆవేదన

పాలకోడేరు: నిరుపేద రైతులమైన తమపై అధికారులు, ప్రభుత్వం దయచూపాలని పాలకోడేరులో జగనన్న ఇళ్ల స్థలాలకు భూమిలిచ్చిన రైతులు వేడుకుంటున్నారు. జగనన్న లేఅవుట్లకు భూములిచ్చిన రైతులు పరిహారం ఇవ్వాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం పదో రోజుకు చేరింది. బాధిత కుటుంబ సభ్యులు మోకాళ్లపై కూర్చుని చేతులు జోడించి విన్నూత్న రీతిలో నిరసన తెలిపారు. దీక్షలు చేపట్టి పది రోజులు కావొస్తున్నా తమ వద్దకు ఒక్క అధికారి కూడా రాలేదని బాధితులు వాపోతున్నారు.




సంక్షేమ సారథులు వాలంటీర్లు

కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆపదలో ఉన్నవారికి ఆపద మిత్రులుగా, సంక్షేమ కార్యక్రమాలు అందించే సంక్షేమ సారథులుగా దేశవ్యాప్తంగా వాలంటీర్ల వ్యవస్థ గుర్తింపు పొందిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం స్థానిక త్యాగరాజ భవన్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు విశేష సేవలందించారని తెలిపారు. అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులని ఆమె అన్నారు. ఇప్పుడు పురస్కారం పొందలేని వాలంటీర్లు పోటీ పడి ఉత్తమ సేవలందించి వచ్చే సంవత్సరం పురస్కారం అందుకునేలా కృషి చేయాలన్నారు. బడిఈడు పిల్లలు బడి బయట ఉండకుండా చూడాలని, బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 8,370 మంది సేవా మిత్రలు, 128 మంది సేవారత్నలు, 35 మంది సేవ వజ్రాలను ఎంపిక చేశారని, వీరిని ఆయా నియోజకవర్గ స్థాయిలో సత్కరిస్తారని తెలిపారు. భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇంతటి మంచి వాలంటీర్ వ్యవస్థ ఎక్కడా లేదన్నారు. ఆపద కాలంలో ఆదుకునే విధంగా వాలంటీర్లు ఉన్నారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల ఏర్పాటుతో పరిపాలన మరింత సులభతరమైందన్నారు. జిల్లాస్థాయిలో కొంతమందికి సేవామిత్ర, రత్న, వజ్ర పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ ఛైర్మన్ పెండ్ర వీరన్న, భీమవరం ఎంపిపి పేరిచర్ల విజయనరసింహరాజు, భీమవరం ఆర్‌డిఓ దాసి రాజు, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల, డిఎల్‌డిఓ కెసిహెచ్.అప్పారావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.



పురస్కారాలు అందిస్తున్న కలెక్టర్, జెసి, ఎంఎల్ఎ

బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి పూర్ణ - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - భీమవరం

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పి.పూర్ణ డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆ సంఘం జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు అధ్యక్షత వహించారు. తొలుత పెద్దిరాజు మాట్లాడుతూ మహిళా రెజ్లర్ల సమస్యపై కేంద్రం చర్యలు తీసుకోని పక్షంలో ప్రజాసంఘాలను, ప్రజాతంత్ర వాదులను, వివిధ రాజకీయ పార్టీలను కలుపుకుని ఆందోళన చేస్తామని కేంద్రాన్ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.పూర్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. బ్రిజ్‌భూషణను వెంటనే విధుల నుండి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను ప్రజలంతా తిప్పికొట్టాలన్నారు. రాబోయే రోజుల్లో బిజెపిని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ మహిళా రెజ్లర్ల సమస్య ఢిల్లీ మైదానాల్లో సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు మాట్లాడుతూ ఈ సమస్యపై మహిళా కమిషన్ తక్షణం స్పందించాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.ధనుష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి క్రీడలు, క్రీడాకారుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సత్యనారాయణ, మెడికల్ రిప్స్ జిల్లా నాయకులు శిరీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు టి.ప్రసాద్, మోహిని, శాంతి, శ్రీను, యుటిఎఫ్ జిల్లా నాయకులు భవాని ప్రసాద్, జెవివి జిల్లా నాయకులు ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పూర్ణ

సుందరయ్య స్ఫూర్తితో పోరాటాలు

వర్ధంతి సభల్లో నేతలు
పలుచోట్ల సేవా కార్యక్రమాలు



తాడేపల్లిగూడెంలో మాట్లాడుతున్న మంతెన సీతారాం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

సుందరయ్య నేర్పిన పోరాట స్ఫూర్తితో కార్మికవర్గం తమ హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో పుట్టా వేణుగోపాలచౌదరి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి సీతారాం మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసి, అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. నేడు దేశంలో పాలకులు మతతత్వ విధానాలతో ప్రజలపై దాడి చేస్తున్నారని విమర్శించారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి అవసరమైన చట్టాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై, కార్మికులపై పాలకుల దాడులను సమరశీల పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, జవ్వాది శ్రీను, డి.వెంకట్రావు మాట్లాడారు. తొలుత సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు గీతాలు ఆలపించారు.

పీడిత ప్రజల ప్రియతమ నేత వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన నందమూరులో ఉపాధి పని ప్రదేశంలో కూలీల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు, మండల కార్యదర్శి కండెల్లి రమేష్‌బాబు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గొరిసుపూడి సర్వేశ్వరరావు, మార్లపూడి సూరిబాబు, వీరెల్లి పోతురాజు, ఆరుగుల మునీశ్వరరావు, ప్రత్తిపాడు చంద్రమ్మ, కుప్పసెట్టి రత్నం, కుప్పసెట్టి నరేష్ పాల్గొన్నారు.

ఆచంట: శ్రామికవర్గ ఐక్యతను చాటిచెప్పిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం సీనియర్ నాయకులు తోటపల్లి సత్యన్నారాయణ, తలుపూరి బుల్లబ్బాయి అన్నారు. సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా స్థానిక అమరవీరుల భవనం వద్దదాయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు వద్దిపర్తి అంజిబాబు, ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నర్సింహమూర్తి, పి.మోహన్‌రావు పాల్గొన్నారు. పెనుమంచిలిలో పొలాల మధ్య ఉపాధి హామీ కూలీలతో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్‌విఎన్.శర్మ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. నేతలు కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పే స్లిప్‌లు ఇవ్వడం లేదని, టెంట్లు లేవని వాపోయారు. కార్యక్రమంలో నేతలు తోటపల్లి సత్యనారాయణ, తలుపూరి బుల్లబ్బాయి, సిర్రా విఘ్నేశ్వరుడు, మానుకొండ రాంబాబు పాల్గొన్నారు.


కుట్టు, అల్లికల శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నేతలు

మహిళలకు కుట్టు, అల్లికల శిక్షణా కేంద్రం ప్రారంభం

తాడేపల్లిగూడెం: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనంలో మహిళలకు కుట్టు మిషన్లు, మగ్గం వర్కు, లేసు అల్లిక వర్కుల్లో శిక్షణను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ విస్తరించాలన్నారు. పెట్టుబడిదారి సమాజంలో కుటుంబ సభ్యులు అందరూ పనిచేస్తేనే కుటుంబం గడవడం సాధ్యమని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి సుందరయ్య నిరంతరం కృషి చేశారన్నారు. సుందరయ్య వారసులుగా పిలవబడే మనం ఆయన ఆశయం కోసం ముందుకు సాగాలని, ప్రజా పోరాటాలు నిర్మించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, నేతలు ధనాల వెంకట్రావు, పుట్టా వేణుగోపాలచౌదరి, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, శిద్దిరెడ్డి శేషుబాబు, చిటికిన రాము, పోతు శ్రీనివాస్ యశోద, పి.నాగేంద్రబాబు, గొర్రెల సతీష్‌కుమార్, మెట్రెడ్డి రమణ, పులిమంతుల రమణ, స్థానిక భాగ్యలక్ష్మీపేట, సీతారాంపేట, యాగర్లపల్లి మహిళలు పాల్గొన్నారు.

గణపవరం: సుందరయ్య జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని సిపిఎం జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. పిప్పరలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పెచ్చెట్టి నరసింహమూర్తి, నేతలు నరాలశెట్టి రామకృష్ణ, సోడదాసి సంజీవరావు, చిన్నం చిననాగేశ్వరరావు, పి.గోవింద్ పాల్గొన్నారు.

పెనుమంట్ర: కులవ్యవస్థను చిన్నతనంలోనే నిరసించిన ఘనత సుందరయ్య సొంతమని సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు అన్నారు. ఓడూరులో ఆ పార్టీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు నేతల నాగేశ్వరరావు, నేతల సత్యానందం, పెదపాటి రాజు, కొల్లపు జ్యోతి, అరుణ కుమారి పాల్గొన్నారు.

పాలకొల్లు: సుందరయ్య ఆశయ సాధనే ఆయనకు ఘన నివాళులని సిపిఎం సీనియర్ నేత వలవల శ్రీరామ్మూర్తి అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి, గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలలో మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, నేతలు దిగుపాటి రాజగోపాల్, గుబ్బల సత్యనారాయణ, అజయ్‌కుమార్, పురుషోత్తం, కె.అరుణ్, వేగి రత్తయ్య, సుబ్బారావు, వెంకటేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పోడూరు: తూర్పుపాలెంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం మండల కార్యదర్శి మూడే మోజెస్ మాట్లాడారు. కార్యక్రమంలో కారెం సంపతరావు, బుసి రత్నరాజు, నాని, యాకోబు, బొంతు దుర్గ, బొక్కా రోజా, గుబ్బల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఉండి: చెరుకువాడలో సిపిఎం నేత చీరల శేషగిరి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మితి కిషోర్, పడమటి ఆంజనేయులు, మామిడాల మాణిక్యాలరావు, చీరల శ్రీనివాస్, కొండవీటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: స్థానిక ఉల్లిపాయల మార్కెట్ యూనియన్ ఆఫీసులో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చిర్ల పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో బాబూరావుతోపాటు సిరపరపు రంగారావు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నుంచి మద్రాస్ వరకు 2500 కిలోమీటర్లు వందలాది మందితో పాదయాత్ర జరిపిన మహావ్యక్తి సుందరయ్యని కొనియాడారు. కార్యక్రమంలో చల్ల చంద్రరావు, అల్లు సుబ్బారావు, బంకురు నాగేశ్వరరావు, సత్తి కోదండరామిరెడ్డి, ఆడప ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు : గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవటమే సుందరయ్యకు నిజమైన నివాళి అని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా యానాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రాంతంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జరిగిన సభకు సంఘం మండల కార్యదర్శి మరపట్ల దానయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పెనగంటి దుర్గ, మాదాసు శ్రీను, గిద్ద భద్రరావు, తాడి సుబ్బయ్య, గిద్ద మోహన్ గాంధీ, వెంకట్రావు పాల్గొన్నారు.

తణుకురూరల్: సుందరయ్య పోరాట స్ఫూర్తితో నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గార రంగారావు, అడ్డగర్ల అజయకుమారి, పి.దక్షిణామూర్తి, గుబ్బల గోపి, కడలి వీర్రాజు, సింగులూరి సత్యనారాయణ, బి.శ్రీహరి, నర్సింహారావు, భారతి పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రజాసంఘాల భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బళ్ల నాగలక్ష్మి, హేమంత్, కాసా మోహన్, నిఖిల్, చల్ల హేమంత్, నక్క లీలాశ్రీనివాస్, బండి ఫణేంద్ర, గూడూరి సాయి, చందు జల్దాని రోహిత్ పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నేతలు

30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పాలకోడేరు: సుందరయ్య వర్ధంతి సందర్భంగా పెన్నాడలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శేషపు అసిరియ్య మాట్లాడుతూ సుందరయ్య వర్ధంతి సందర్భంగా దాతల సహకారంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో భవాని, దుర్గ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఆకివీడు: ప్రభుత్వమే చలువ పందిళ్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి నిర్వహించాలని సిపిఎం సీనియర్ నాయకులు బొక్కా సత్యనారాయణ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక వెలమపేట రామాలయం వద్ద బండి అంజయ్య ముఠా కార్మిక కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పట్టణ కార్యదర్శి కె.తవిటి నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, నేతలు జి.విజయలావణ్య, పెంకి అప్పారావు, బి.రాంబాబు, లింగాల బలరాం, డోకల రవితేజ, సందక సూరిబాబు, బివి.వర్మ, నెల్లి సతీష్ పాల్గొన్నారు.

మతతత్వ బిజెపిని పారదోలి లౌకికవాద పార్టీలకు విజయం చేకూర్చడమే సుందరయ్యకు నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొక్కా సత్యనారాయణ, కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, గోపిశెట్టి రామారావు, వర్మ, డి.లక్ష్మి, రవితేజ, సందక సూరిబాబు, జి.ధనుష్, చిన్న పాపారావు పాల్గొన్నారు.

పెనుగొండ: సుందరయ్యను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సుందరయ్య వర్ధంతి సభలో ఆయన మాట్లాడగా షేక్ పాదుషా, పులిదిండి రామారావు, నేలపు ఆదినారాయణ, శీలం ఏసు, మాదాసు నాగేశ్వరరావు, నాగిశెట్టి గంగారాం పాల్గొన్నారు.

అత్తిలి: సిపిఎం ఈడూరు, మంచిలి గ్రామ శాఖల ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. నేతలు బొట్టా అప్పారావు, ఎం.సురేష్, కె.ధర్మేంద్ర మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కీర్తిశేషులు కొమ్మన సత్యం పేరిట ఆయన కుమారులు మజ్జిగ అందించారు.

అత్తిలిలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేష్, మాధవి, వెంకటలక్ష్మి, వి.శ్రీనివాస్, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

మొగల్తూరు : సుందరయ్య వర్ధంతిని స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యడ్ల చిట్టిబాబు, ఆదుర్తి సాంబమూర్తి, వీరా పాండురంగారావు, కొత్తపల్లి నాగరాజు, ముువ్వల రాజారావు, కడలి ఏడుకొండలు, చిలకలపూడి నాగేశ్వరరావు, అడ్డాల ఏడుకొండలు, చల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

యలమంచిలి: చించినాడలోని అమరవీరుల స్మారక భవనంలో సుందరయ్య వర్ధంతి సభ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాతిరెడ్డి జార్జి అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు కేతా సూర్యారావు మాట్లాడుతూ సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సుందరయ్య చిత్రపటానికి సరిపల్లి జయప్రభ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, నాయకులు మాసవరపు సుబ్బారావు, దేవ సుధాకర్, జిల్లెళ్ల ప్రశాంతి, ముస్కుడి జయశ్రీ, కానేటి ప్రియాంక, చెట్టిమి భాస్కరరావు, సత్యనారాయణ, యడ్ల మోహన్‌రావు, కుమార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పోడూరు: సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్, బురాబత్తుల వెంకట్రావు, కొప్పర్తి నరసింహమూర్తి, తాళాబత్తుల గాంధీ, మూడే మోజేష్, కె.పెద్దిరాజు, బాలం పెద్దిరాజు, కొల్లా సూరిబాబు, కడలి సూర్యారావు, జోషి క్రాంతికుమార్, కాటూరి యాకోబు పాల్గొన్నారు.

నరసాపురంటౌన్: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని మీరా స్మారక గ్రంథాలయం, సేవా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ప్రారంభించారు. సేవా కార్యక్రమాల నిర్వహణలో సుందరయ్యకు సాటి లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మీరా స్మారక గ్రంథాలయం సేవా విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు మంచిలి నీలకంఠం, పొగాకు నారాయణరావు, పొన్నాడ రాము, బూడిద జోగేశ్వరరావు, నోముల కొండ పాల్గొన్నారు.

వైఎస్ పాలెం సాయి పవన్ గొడౌన్‌లో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తెలగంశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, రామకష్ణ, రాంబాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాలకోడేరు: సుందరయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్.అసిరియ్య అన్నారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మరియమ్మ, రామారావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: సుందరయ్య వర్ధంతి సిపిఎం ఆధ్వర్యంలో ఇటుకలగుంటలో నిర్వహించారు. మండల కన్వీనర్ పాలుపూరి సత్యనారాయణ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోకండెల్లి సోమరాజు, పాల్పురి సత్యవతి, మాగంటి వెంకటరమణ, వెంకాయమ్మ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి ఇటుకులగుంటలో నిర్వహించారు. ఐద్వా మండల కార్యదర్శి పాలుపూరి సత్యవతి మాట్లాడారు. సుబ్బలక్ష్మి, వీరమణి, శిరీష, ధనలక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు.

కాళ్ల: సుందరయ్య పీడిత ప్రజల కోసం ఎనలేని కృషి చేశారని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ అన్నారు. సిపిఎం కార్యాలయంలో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సుందరయ్య చిత్రపటానికి గరికిముక్కల ఆజమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తిరుమాని శ్రీను, రామలక్ష్మి, చాట్ల ఏసురత్నం, మండా సూరిబాబు, తానుకొండ వెంకటేశ్వరరావు, దాసి బాలయ్య, నంద్యాల నరసింహమూర్తి, దాసరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్: సుందరయ్య వర్ధంతి స్థానిక మీరా గ్రంథాలయంలో సిపిఎం ఆధ్వర్యాన నిర్వహించారు. ముఖ్యవక్త సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ దేశంలో అత్యున్నత ప్రజాదరణ కలిగిన నేతల్లో సుందరయ్య మొదటి వరుసలో ఉన్నారన్నారు. సుందరయ్యను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడగా నేతలు పొన్నాడ రాము, పొగాకు నారాయణరావు, బూడిద జోగేశ్వరరావు, నోముల కొండ, తెలగంశెట్టి సత్యనారాయణ, జల్లి రామ్మోహన్‌రావు, గుత్తుల రామచంద్రుడు, వాటాల ధనుంజయ్ పాల్గొన్నారు.


భీమవరంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం, నేతలు

సుందరయ్య వర్ధంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా చలివేంద్రాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

భీమవరం: ప్రజా సమస్యల పరిష్కారానికి సుందరయ్య పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పిలుపునిచ్చారు. పీడిత ప్రజల విముక్తిప్రదాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సుందరయ్య చిత్రపటానికి బలరాం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య స్వాతంత్రోద్యమంలో భాగంగా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని మన జిల్లాలోనే అరెస్టయ్యారన్నారు. జిల్లాలో ఉద్దరాజు రామంతో కలసి పార్టీని స్థాపించారన్నారు. రాజ్యసభ సభ్యునిగా పార్లమెంటులో అడుగుపెట్టి వ్యవసాయ కార్మికుల, కార్మికుల సమస్యలపై గళమెత్తిన ప్రజానాయకుడని కొనియాడారు. సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో, కార్మికవాడల్లో చలివేంద్రాలు ప్రారంభించినట్లు బలరాం తెలిపారు. కార్యక్రమంలో నేతలు ఎం.రామాంజనేయులు, ఎం.వైకుంఠరావు, బొక్కా సత్యనారాయణ, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, బంగారు వరలక్ష్మి, కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోవార్డులో చలివేంద్రం ప్రారంభం

పట్టణంలోని ఆరో వార్డులో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బొక్కా సత్యనారాయణ, నేతలు గాదిరాజు సూర్యనారాయణరాజు, జి.శ్రీనివాస్, బోస్‌రాజు, గణిరాజు, రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం ఆదర్శప్రాయం

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి

సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి అన్నారు. గరగపర్రు ఉద్యమ కేసులో కోర్టుకు హాజరైన వారంతా కోర్టు వెలుపల సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రవి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా పార్లమెంట్‌కు సైకిలుపై నిరాడంబరుడు సుందరయ్య అని కొనియాడారు. ఆయన ఆశ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ వలీ, జక్కంశెట్టి సత్యనారాయణ, ఎం.ఆంజనేయులు, పి.నరసింహమూర్తి, నారపల్లి రమణరావు, పిల్లి ప్రసాద్, ఎన్.రామకృష్ణ, ఎం.పెంటారావు, పళ్లెం భీమన్న, శ్రీను, బైరి ఆంజనేయులు, గవర సత్యనారాయణ, పివిఆర్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


భీమవరంలో కోర్టు బయట..


తాడేపల్లిగూడెం ఉల్లిపాయల జట్టు కార్యాలయంలో

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - గణపవరం

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.ఆంజనేయులు కోరారు. గణపవరం సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు జీతాలు పెరగనపోయినా పని మాత్రం పెరిగిందన్నారు. కార్మికులకు జీఓలు అమలు చేసి కనీస వేతనంతో పాటు వారికి చెప్పులు, యూనిఫారం, కొబ్బరినూనె, సబ్బులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. జిల్లా అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండలంలో ఉన్న పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను వినియోగించుకోండి

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైఎస్ఆర్ క్లినిక్‌లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని గణపవరం ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.సంతోష్‌నాయుడు అన్నారు. మండలంలోని వరదరాజపురం సచివాలయం వద్ద గురువారం ఫ్యామిలీ డాక్టర్ ద్వారా 191 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా సంతోష్‌నాయుడు మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్‌లో 67 రకాల మందులు అందిస్తామని, 14 రకాల టెస్టులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జాలాది విల్సన్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ గేదెల శ్రీనివాసు పాల్గొన్నారు.

ఉండి :ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ అడబాల వెంకట అప్పారావు అన్నారు. మండలంలోని ఎన్ఆర్‌పి అగ్రహారంలోని హెల్త్ క్లినిక్ వద్ద ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బి.సాయిచంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అడబాల వెంకట అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి వారికి కావాల్సిన వైద్య సదుపాయాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

అధికారుల సమన్వయ లోపంతో గృహ నిర్మాణాల ప్రగతి ఆశాజనకంగా లేదని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల పురోగతిపై ఆయన గృహ నిర్మాణ శాఖ అధికారులతో శుక్రవారం స్థానిక ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. అర్బన్ లే అవుట్లు మట్టి పూడిక పనులు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మూడు రకాల మోడల్ గృహాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. అప్పుడే లబ్ధిదారులు ఒక అవగాహనకు వచ్చి నిర్మాణాలకు ముందుకు వస్తారని ఆయన వివరించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చురుకుగా కొనసాగేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని, ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. ఈ సమీక్షలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, గృహ నిర్మాణ శాఖ డిఇఇ వివిఎస్ సిద్ధాంతి, డిఇ పి.వెంకటేశ్వరరావు, ఎఇ ఎంఎన్‌వి రవీంద్ర, ఎంపిడిఒ వైఎస్ఎన్ శివప్రసాద్‌వర్మ, జెడ్‌పిటిసి సభ్యులు బాపూజీ, రాంబాబు పాల్గొన్నారు.

నేడు పాలకోడేరు మండల సమావేశం

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎస్.ఖాన్ గంగాధరరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అధికారులంతా సంబంధిత శాఖల అభివృద్ధి గణాంకాలతో హాజరు కావాలని సూచించారు.

రవికి పలువురి అభినందన

ప్రజాశక్తి - ఉండి

టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికారిక కమిటీ ఉండి నియోజకవర్గ కన్వీనర్‌గా ఉండికి చెందిన టిడిపి యువ నేత మల్లువలస రవీంద్రనాథ్ (రవి) నియమితులయ్యారు. ఈ నియామక వివరాలను రవి మీడియాకు శుక్రవారం వెల్లడించారు. టిడిపి రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయీ బ్రాహ్మణ సాధికారిక కమిటీలను నియమించిందన్నారు. భవిష్యత్తులో సాధికారిక కమిటీలు చేతి వృత్తిదారులకు అందించాల్సిన సహాయ సహకారాలు, వారి ఉన్నతికి తోడ్పాటు, పలు అంశాలను టిడిపి పెద్దలకు వివరించనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మే16వ తేదీన మంగళగిరి టిడిపి కార్యాలయంలో నాయీ బ్రాహ్మణ సాధికారిక కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారన్నారు. ఈ సందర్భంగా రవిని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు, పొత్తూరి వెంకటేశ్వరరాజు, టిడిపి ఉండి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

23న మినీ జాబ్‌మేళా

తాడేపల్లిగూడెం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం శ్రీ వాసవి డిగ్రీ కాలేజీలో ఈ నెల 23వ తేదీ మంగళవారం మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి ఎ.కృష్ణారెడ్డి, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్.మధుభూషణరావు తెలిపారు. విద్యార్హత, ఉద్యోగాలు ఈ చక్కని సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేళాలో బిఇ మహీంద్రా, హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్ కంపెనీలలో కస్టమర్ సపోర్ట్, అసోసియేట్ (వాయిస్ ప్రాసెసింగ్ నాన్ టెక్నికల్) జూనియర్ కెమిస్ట్, జూనియర్ టెక్నీషియన్, జూనియర్ ఆఫీసర్ సంబంధిత ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు డి.ప్రసన్న 7013896277 సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు.

నేరాలు.. ఘోరాలు..

మద్యం స్థావరాలపై దాడి

నలుగురు అరెస్టు

రూ.2.38 లక్షల విలువైన మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని పిప్పర గ్రామంలో మద్యం స్థావరాలపై గణపవరం పోలీసులు దాడి చేసి రూ.2,38,960 విలువైన 401 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌పి రవిప్రకాష్ తెలిపారు. గణపవరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పిప్పర గ్రామానికి చెందిన రావిపాటి శ్రీనివాసరావు ఉంగుటూరు మండలం వద్దూరు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ ఎ.పాపినాయుడు కలిసి అరుణాచల్ ప్రదేశ్ కర్ణాటక పాండిచ్చేరి ప్రాంతాల నుంచి మద్యం బాటిల్ తీసుకొచ్చి పిప్పర గ్రామానికి చెందిన జుత్తిగ నాగేశ్వరరావు, గారిసాల రాంబాబు సహకారంతో అధిక ధరలకు అమ్ముతున్నట్లు చెప్పారు. పిప్పర గ్రామంలో అక్రమ మద్యం రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్టు అయినవారిలో తోటకూరా శివరామరాజు, రావిపాటి శ్రీనివాసరావు, జుత్తిగ నాగేశ్వరరావు, గారిసాల రాంబాబు ఉన్నారని తెలిపారు. మరో నలుగురు ఐ.పాపినాయుడు, కొలనువాడ సురేష్, రాజు, ఇందుకూరి సూర్యనారాయణరాజులను అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. బాటిళ్ల స్వాధీనం పాల్గొన్న గణపవరం పోలీసు సిబ్బంది సి.హెచ్.కొండలరావు, కె.విల్సన్‌బాబు, పిట్టా జగదీశ్వరరావు ఎస్‌పి రవిప్రకాష్ అభినందించి రివార్డులు అందించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి శ్రీనాథ్, గణపవరం ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు, గూడెం రూరల్ సిఐ ఎస్‌వివిఎస్.మూర్తి, పెంటపాడు ఎస్ఐ జి.సత్యనారాయణ, గూడెం రూరల్ ఎస్ఐ వివిఎస్ భద్రం, గణపవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటాడుతున్న ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - ఉండి

మండలంలోని పెదపుల్లేరు గ్రామంలో పేకాట స్థావరాలపై ఉండి పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7870 నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిపై ఎస్ఐ కె.గంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజాశక్తి - వీరవాసరం




పేదలకు దుప్పట్లు పంచుతున్న ఎంపిపి దుర్గావాణి

సుందరయ్య వంటి మహనీయులు దేశం కోసం చట్టసభల్లో రేవనెత్తిన అంశాలు నేటికీ చర్చనీయాంశమేనని ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని అన్నారు. జుత్తిగ మారియ్య వర్ధంతిని కొణితివాడలో ఆయన స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ పోతుల మృత్యుంజయ అధ్యక్షతన నిర్వహించిన సభలో జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ సుందరయ్య వారసులుగా తమకు ఊపిరి ఉన్నంతవరకు ఆయన ఆశయ సాధనకు పాటు పడతామన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు అందించారు. తొలుత సిపిఎం సీనియర్ నాయకులు కడలి వీరన్నశెట్టి జెండా ఆవిష్కరించారు. కేతా జ్యోతిబసు, ఆయినంపూడి బాబురావు సుందరయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వీరవల్లి చంద్రశేఖర్, బాలం విజయకుమార్, బొల్లెంపల్లి ప్రసాద్, చైతన్యప్రసాద్ పాల్గొన్నారు.

ఆణిముత్యాలు సంజీవరెడ్డి, సుందరయ్య

ప్రజాశక్తి - భీమవరం రూరల్



మాట్లాడుతున్న ప్రసాదరాజు, రంగసాయి

మాజీ రాష్ట్రపతి డాక్టర్ నీలం సంజీవరెడ్డి జయంతి, ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పుచ్చలపల్లి సుంద రయ్య వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక క్వీట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్‌రాజు మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది మహనీయులు ఉద్యమాలు చేశారని, వారిలో పుచ్చలపల్లి సుందరయ్య, నీలం సంజీవరెడ్డి ఆణిముత్యాలని చెప్పారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జవ్వాది శ్రీనివాస్, ఎం.సీతారామప్రసాద్, ఉండపల్లి రమేష్ నాయుడు, గంటా సుందరకుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌సి పాందువ్వ శ్రీనుకు పితృవియోగం

ప్రముఖుల సంతాపం

ప్రజాశక్తి - ఉండి



నారాయణరాజు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

మండలంలోని పాందువ్వ గ్రామానికి చెందిన మాజీ ఎంఎల్‌సి, టిడిపి సీనియర్ నాయకులు మంతెన వెంకట సత్యనారాయణరాజు (పాందువ్వ శ్రీను) తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు మంతెన నారాయణరాజు కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఎఐజి హాస్పిటల్‌లో చికిత్సపొందు తున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందినట్లు మంతెన వెంకట సత్యనారాయణరాజు తెలిపారు. నారాయణ మృతదేహానికి ఉండి, పాలకొల్లు ఎంఎల్‌ఎలు మంతెన రామరాజు, నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు, మాజీ జెడ్‌పి ఛైర్మన్ ముల్లపూడి బాపిరాజు, ఉంగుటూరు మాజీ ఎంఎల్ఎ, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, టిడిపి తాడేపల్లిగూడెం ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, నెల్లూరు టిడిపి నాయకులు బీద రవిచంద్ర, కొత్తపల్లి నాగరాజు, ముదుండి సురేంద్రవర్మ నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణరాజు ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలకరించేవారని, అటువంటి వ్యక్తి మరణం మంతెన వెంకట సత్యనారాయణ రాజు కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని అన్నారు.

నారాయణరాజు మృతి బాధాకరం

పాలకొల్లు :మాజీ ఎంఎల్‌సి పాందువ్వ శ్రీనివాస్ తండ్రి నారాయణరాజు మృతి ఆయన కుటుంబానికి మాత్రమే కాకుండా జిల్లా ప్రజలకు ఎంతో నిరాశ కలిగించిందని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. నారాయణరాజు మృతదేహంపై పూలమాలలు ఉంచి ఎంఎల్ఎ నివాళులర్పించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు.

వాలంటీర్లకు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక మాగంటి ఫంక్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు భీమవరం ఆర్‌డిఒ తాడేపల్లిగూడెం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ దాసిరాజు నిర్వాహకులుగా వ్యవహరించారు. ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు మంత్రి కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ ప్రశాంతి పురస్కారాలు అందించారు.

'మానవత' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఉండి



మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిటిసి రాము

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని కలిసిపూడి గ్రామస్తులు పలువురు ప్రశంసించారు. మండలంలోని కలిసిపూడి గ్రామంలో మానవత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని పలువురు ఉపయోగించుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ మండల అధ్యక్షులు, కలిసిపూడి ఎంపిటిసి సభ్యులు దంగేటి రామలింగేశ్వరరావు (కలిసిపూడి రాము) మాట్లాడుతూ వాహనదారులు, బాటసారులు, గ్రామస్తులు ఈ మజ్జిగ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్న ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం పొందడానికి ఈ చలివేంద్రాలు ఎంతగానో తోడ్పాటునిస్తాయన్నారు. మానవత సంస్థ సేవలను మండలంలో విస్తృతం చేయడానికి మరింత కృషి చేస్తున్నట్లు దంగేటి రామలింగేశ్వరరావు తెలిపారు. తనకు సహకారం అందిస్తున్న కలిసిపూడి గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు డ్రాయింగ్ కిట్స్

నరసాపురం టౌన్ : నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన విబిరంలో పాల్గొన్న విద్యార్థులకు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త రాజేంద్ర జ్యూవెలర్స్ అధినేత అజిత్‌జైన్ డ్రాయింగ్ కిట్స్ పంపిణీ చేశారు. తోట శ్రీనివాస్ పువ్వులు, పక్షులు బొమ్మలు గీయడంలో బేసిక్స్, చిత్రలేఖనంలో శిక్షణ ఇచ్చారు. సిహెచ్.శ్రీనివాస్ ఫన్నీ ఇంగ్లీష్‌లో పాలిన్ డ్రమ్స్ వార్డ్స్ గురించి వివరించారు. తామర కృష్ణ మెడిటేషన్ యోగా క్లాసులు ఆరోగ్యం, ధ్యానం గురించి తెలిపారు. పిల్లల ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలపై జీవన్ కుమార్, సుధీర్‌మోహన్ పరీక్ష నిర్వహించారు. అనంతరం సంజూస్ డ్యాన్స్ అకాడమీ ఆత్మారిరమ ఆధ్వర్యంలో డ్యాన్స్ క్లాస్‌లు వెస్టన్ డాన్స్‌లో శిక్షణ ఇచ్చారు. శాస్త్రవేత్త ఆర్‌వి.సుబ్బారావు పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - వీరవాసరం

విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేసి దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) సిఐ వివిఎస్ఎన్.వర్మ అన్నారు. ఎస్ఎఫ్ఐ వీరవాసరం మండల శాఖ ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా వీరవాసరం ఎస్ఎంబిటిఎవి, ఎస్ఎన్ డిగ్రీ కళాశాల వేదికగా నిర్వహించిన స్టూడెంట్ ఫెస్ట్ 2023 గురువారంతో ముగిసింది. సే నో టు డ్రగ్స్ నినాదంతో నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో క్రికెట్, వాలీబాల్, షటిల్, క్విజ్, పాటలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెస్ట్ ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందించారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్మ మాట్లాడుతూ మత్తు పదార్థాలు నివారించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన పలు చట్టాలు, శిక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వాసు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోకుండా కొత్త విషయాలు అధ్యయనం చేయడంలోనూ, ఎంచుకున్న లక్ష్యాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రిన్సిపల్ వి.నరసింహారావు మాట్లాడుతూ గ్రంథాలయాలకు వెళ్లడం, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు చెడుకు దూరంగా ఉండవచ్చన్నారు.

వీధి కుక్కలకు వ్యాక్సినేషన్

నరసాపురం టౌన్ :పురపాలక సంఘ పరిధిలోని వీధి కుక్కలకు యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. నరసాపురం పట్టణ పరిధిలోని వీధి కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని ప్రజల నుంచి, ప్రజాప్రతినిధుల నుంచి పలుమార్లు ఫిర్యాదులు రావడంతో పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ సుధాకర్, నరసాపురం వెటర్నరీ డాక్టర్, కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కుక్కలు అధికంగా ఉన్న ప్రాంతాలకు సంచార వాహనాల్లో వెళ్లి వాక్సినేషన్ వేశారు. శుక్రవారం 26 వీధి కుక్కలకు ఎఆర్‌వి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, నరసాపురం శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.ప్రభాకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు



గ్రామస్తులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న పివిఎల్

ప్రజాశక్తి - పాలకోడేరు

తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నిరుపేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేదని, వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలం మంజూరు చేసిందని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరసింహరాజు అన్నారు. మండలంలోని వేంద్ర గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణరాజు (చంటిరాజు) ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. పేదల అభ్యున్నతి కోసం వైసిపి నిరంతరం పనిచేస్తుందన్నారు. ఎంపిపి చంటిరాజు మాట్లాడుతూ గడపగడపకు వెళ్తుంటే గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కడలి నాగేశ్వరి, ఉప సర్పంచి భూపతి రాజు సుబ్బరాజు, ఎంపిటిసి సభ్యులు పాల జ్యోతి, ఉప ఎంపిపి ఆదాడ లక్ష్మీతులసి, వైసిపి నాయకులు కె.వెంకటేశ్వరరావు, ఎస్.వేణు, వేగి రమణ, నేలపాటి రాజబాబు, గండి జాన్, ఇంటి దేవరాజు, బి.నాగరాజు, కోణాల సుబ్బారావు, నెలపాటి బాలస్వామి, శేఖర్‌బాబు, కె.రాంబాబు, సిహెచ్.దొరబాబు, జి.కిరణ్ పాల్గొన్నారు.

'చంద్రబాబు వ్యాఖ్యలు సరికావు'

అమరావతిలో సెంటు భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు ఎంపిపి చంటిరాజు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

విద్యార్థులు సమన్వయం పాటించాలి

భీమవరం రూరల్ +ప్రతిభ కలిగిన విద్యార్థులు సమన్వయం పాటిస్తూ వినయ విధేయలతో ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులను ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ కార్యాలయంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అభినందించారు. మున్సిపల్ హైస్కూల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహ బహుమతులను అందిస్తుందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆరు మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులు అత్యధిక మార్కులను సాధించారని, పిఎస్ఎం బాలికోన్నత పాఠశాల టౌన్ ఫస్ట్ వచ్చిందని చెప్పారు.

విద్యుత్ కోతలు ఆపకపోతే ఆందోళన ఉధృతం : ఎంఎల్ఎ నిమ్మల

పాలకొల్లు :రాష్ట్రంలో విద్యుత్ కోతలకు, ఛార్జీలు పెంచినందుకు నిరసనగా ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు సారథ్యంలో పాలకొల్లు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రాత్రి బస చేసి శుక్రవారం ఉదయం విరమించారు. ఈ సందర్భంగా విద్యుత్ కోతల వల్ల మహిళలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, ఆక్వా రంగం కుదేలైందని ఎడిఇకి వినతి పత్రం అందించారు. సమస్య పరిష్కరించకపోతే వందలాది మందితో సబ్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

రూ.28 లక్షలతో ప్రధాన కాలువలో పూడికతీత

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

నరసాపురం పట్టణం 29వ వార్డు మేదర్ల వంతెన వద్ద రూ.28 లక్షల ఒఅండ్ఎం గ్రాంట్ నిధులతో నరసాపురం నుంచి మొగల్తూరు వరకు ప్రధాన పంటకాలవ పూడిక తీత పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ గట్లు, రహదారులు, సిల్టు, గుర్రపు డెక్క, చెత్త, పిచ్చి మొక్కలు తొలగింపు వంటి వివిధ రకాల 35 పనులకు ఈ ఏడాది సుమారు రూ.6.50 కోట్లు ఒఅండ్ఎం గ్రాంట్ నిధులతో ఇరిగేషన్, డ్రెయినేజీ శాఖల నుంచి నిధులు మంజూరు చేసుకున్నామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని పనులు ప్రారంభించామని తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో అన్ని కెనాల్‌లను ఆధునీకరణ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నీటి ఎద్దడి లేకుండా శివారు ప్రాంతాలకు నీరు పుష్కలంగా అందే విధంగా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.

వెంకటేశ్వరరావును అక్రమ కేసులో ఇరికించారు

ఎస్ఐకు గుత్తులవారిపాలెం వాసుల వినతి

ప్రజాశక్తి - పాలకోడేరు

మోగల్లు పంచాయతీ పరిధిలోని గుత్తులవారిపాలెంలో టైలరింగ్ పనిచేసుకుంటూ జీవిస్తున్న కవురు వెంకటేశ్వరరావును అక్రమంగా సారాయి కేసులో ఇరికించారంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కవురు వెంకటేశ్వరరావు మిషన్ కొట్టులో గుర్తు తెలియని వ్యక్తులు సారాయి సీసాలను పెట్టి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంకటేశ్వరవును పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. దీనిని ఖండిస్తూ సారాయి అమ్మకం అంటే ఏమిటో తెలియని వ్యక్తిపై సారాయి అమ్ముతున్నట్లు సీసాలు పెట్టి ఇరికించిన వ్యక్తుల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు గ్రామస్తులు శుక్రవారం రాత్రి బయలుదేరారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. ప్రశాంతంగా ఉండే పల్లె వాతావరణంలో ఇటువంటి దుష్ట చర్యలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఈ సమస్యను పరిష్కరించకుంటే తాము ఎస్‌సి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు తెలిపారు. ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అక్రమంగా సారాయి సీసాలు పెట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

ప్రజాశక్తి - తణుకు

పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని కొమ్మాయిచెరువు గట్టు అర్బన్ హెల్త్‌ను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొమ్మాయి చెరువు వార్డు సచివాలయ ఏరియాలో డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని ఆఫీసర్ డాక్టర్ రాజా నాగభూషణంను అడిగి తెలుసుకున్నారు.

తాడేపల్లిగూడెం :పరిసరాల పరిశుభ్రత పాటించి దోమల వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలు కడకట్ల, యగర్లపల్లి, వీవర్స్ కాలనీ, ఎన్‌టిఆర్ జంక్షన్2, కడకట్లలలో జరుగుతున్న డ్రైడే కార్యక్రమాలను ఆయన శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.